తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
20 ఆగస్టు 2025






# ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు

అవినీతి అనే పాము రాష్ట్ర వ్యాప్తంగా విషం చిమ్ముతోంది. రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్, తాండూరులో ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడులు ఈ నీచమైన వ్యవహారాన్ని మరోసారి బట్టబయలు చేశాయి. ఆమనగల్‌లో తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవి రూ.50,000 లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం బాధితుడిని బెదిరించి డబ్బు డిమాండ్ చేసిన ఈ అధికారుల నీతి లేని చర్యలు ప్రజలలో ఆగ్రహం రేకెత్తించాయి. అటు తాండూరులో మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బెజ్జు రమేష్ రూ.15,000 లంచంతో ఏసీబీ వలలో చిక్కాడు. షెడ్ నంబర్ కేటాయింపు కోసం డబ్బు ఆశించిన అతని అకృత్యం బాధితుల ఆవేదనను బయటపెట్టింది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ దాడులు అవినీతికి చెక్ పెట్టే ప్రయత్నంలో ముందడుగు వేశాయి.

**తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు**

- భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్.
- ఏసీబీకి చిక్కిన ఇద్దరు అవినీతి అధికారులు
- రంగారెడ్డి జిల్లాలో ఏసీబీ సంచలన దాడులు
- లంచం తీసుకుంటూ తహసీల్దార్, సర్వేయర్‌తో సహా ముగ్గురు అధికారులు అరెస్టు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్





## దేశ రక్షణ నిధికి నాలుగోసారి రెండు లక్షల యాభై వేల విరాళం

**ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

**తాండూరు అగస్టు 19(జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం జక్కెపల్లి పరిధిలోని రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఆర్బీఓఎల్) జాతీయ రక్షణ నిధికి మరోసారి ఉదారంగా విరాళం అందించింది. పెహెల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఆర్బీఓఎల్ ఇప్పటికే మూడు సార్లు సహాయం అందించగా, మంగళవారం మరోసారి రూ. 2.5 లక్షలు డిపాజిట్ చేసింది. ఈ విషయాన్ని సంస్థ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గతంలో మే నెలలో రూ. 2 లక్షలు, జూన్‌లో రూ. 3 లక్షలు, జులైలో రూ. 2 లక్షలు అందించిన ఆర్బీఓఎల్, తాజాగా రూ. 2.5 లక్షలతో సహా మొత్తం రూ. 9.5 లక్షల విరాళం జాతీయ రక్షణ నిధికి సమర్పించింది. ప్రతి నెల రూ. 2 లక్షలు అందిస్తామన్న తమ హామీని నిర్వర్తిస్తూ, దేశ రక్షణ కోసం కట్టుబడి ఉన్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఉదారతను స్థానికులు, ప్రజలు అభినందిస్తున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య భవనం



**మల్కాజిగిరి, ఆగస్టు 19(జనంసాక్షి)**

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని యాప్రాల్‌లో ఒక వ్యక్తి నివాస భవనం కోసం అనుమతులు పొంది, నిబంధనలకు విరుద్ధంగా గ్రౌండ్ ప్లస్ త్రీ వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలంటూ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. యాప్రాల్ నుండి జవహర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఈ భవన నిర్మాణం జరుగుతోంది. సదరు వ్యక్తి నివాస భవన నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ నుండి అనుమతులు తీసుకున్నారు. అయితే, ఆయన ప్రస్తుతం వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారని, ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని స్థానికులు చెబుతున్నారు, అధికారుల నిర్లక్ష్యంతో ఈ అక్రమ నిర్మాణం వల్ల స్థానికంగా ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు ఎదురవుతాయని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యలపై ప్రజలు పలుమార్లు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారు కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతంలో వాణిజ్య భవనం వల్ల భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయి. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు

**అకాల వర్షాల వల్ల గుండాల్ నాలుగో వార్డులో కూలిన ఇల్లు**



**దోమ ఆగస్ట్ 19 (జనం సాక్షి) :** దోమ మండల్ గుండాల్ గ్రామంలో నాలుగో వార్డ్ లో నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాల వల్ల ఎడతెరువు లేకుండా అకాల వర్షాల వల్ల గుండాల్ లో బోయిని చెన్నయ్య ఇల్లు కూలిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ సందర్శించారు. ఆ ఇంట్లో 50000/- రూపాయలు వస్తువులు నష్టం జరిగినట్లు వివరించారు. అందులో ఉన్న సామాన్లు పగిలిపోవడంతో చాలా నష్టం జరిగింది. జీవనాధారం గడిపే కౌంటర్లు ఫ్రిజ్జీలు పలిగి పోవడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి తనను ఆదుకోవాలని అలాగే అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నట్లుగా బాధితుడు వాపోయాడు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐదుగురు అధ్యాపకులకు ఓయూ నుండి పిహెచ్‌డి ప్రధానం



➤ మిగతా 4లో..

## విద్యుత్ ప్రమాదాలు అధికారుల చర్యలు, కేబుల్ వైర్లు తొలగింపు



**ఉప్పల్ ఆగస్టు 19 (జనంసాక్షి):** రామంతపూర్, పాతబస్తీ బండ్లగూడలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో, విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలోని ఉప్పల్, రామంతపూర్, చిలకానగర్ డివిజన్లలో విద్యుత్ స్తంభాలకు వేలాడు తున్న కేబుల్స్ ను అధికారులు తొలగించారు. ఈ చర్యలు ప్రమాదాల నివార ణకు దోహదపడతాయని భావిస్తున్నారు. ఉప్పల్ ఏఈ గంగాభవాని ఆధ్వర్య ంలో కేబుల్ వైర్లు తొలగింపు ఉప్పల్‌లో చేసారు. ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రమాదకరణంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైర్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.

## రైల్వే కార్మికుల కుటుంబాలకు సౌత్ సెంట్రల్ సొసైటీ అండ



**ఉప్పల్ ఆగస్టు 19 (జనంసాక్షి):** సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కోఆప రేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, రైల్వే కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ, వారికి రావాల్సిన ఎంబిఎఫ్ చెక్కులను అందజేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు డా.సిహెచ్. స్వామి, ఉపాధ్యక్షులు ఆర్.రాంమోహన్ తెలిపారు. తార్నాకలోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన 86వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఈ విషయాలు వెల్లడించారు.

## రామంతపూర్‌లో బీజేపీ, బీఆర్ఎస్ సంయుక్త బంద్



**ఉప్పల్ ఆగస్టు 19 (జనంసాక్షి):** రామంతపూర్ గోకులే నగర్‌లో జరిగిన స ంఘటన నిరసిస్తూ మంగళవారం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు, స్థానిక ప్రజలు బందుకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ ను ండి విశాల్ మార్ట్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బీఆర్ఎస్ మేడ్చల్ మల్కా జి గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు బండారు వెంకట్రావ్,ఎచేతన హరీష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇదేనా మీ ప్రజాపాలన రేవంత్ రెడ్డి సార్

- ఇది ప్రజా పాలన కాదు సంకెళ్ల పాలన



**ఓయూ ఆగస్టు 19 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 21 ఉస్మానియా యూనివర్సిటీ విచ్చేస్తున్న తరుణంలో బిఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో విద్యా ర్థుల సమస్యల పై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భ ంగా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారు అని మొండిపడ్డారు. మా పైన అక్ర మ కేసులు పెట్టడం ఎందుకు అని. బిఆర్ఎస్ వి విద్యార్థి విభాగం నాయకు లు ప్రశ్నించారు .ఏం తప్పు చేశామని అరెస్టు చేశారు అసలు ఎందుకు కేసులు పెట్టారు. మాకు చెప్పండి అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు?

# నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య భవనం

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



**మల్కాజిగిరి,ఆగస్టు19(జనంసాక్షి):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని యాప్రా ల్‌లో ఒక వ్యక్తి నివాస భవనం కోసం అనుమతులు పొంది, నిబంధన లకు విరుద్ధంగా గ్రౌండ్ ప్లస్ త్రీ వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారని స్థానికులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలం టూ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నా రు.యాప్రాల్ నుండి జవహర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఈ భవన నిర్మాణం జరుగుతోంది. సదరు వ్యక్తి నివాస భవన నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ నుండి అనుమతులు తీసుకున్నారు. అయితే,ఆయన ప్రస్తుతం వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారని, ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధ మని స్థాని కులు చెబుతున్నారు, అధికారుల నిర్లక్ష్య ంతో ?ఈ అక్రమ నిర్మాణం వల్ల స్థాని కంగా ట్రాఫి క్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు ఎదురవు తాయని కాలనీ వాసులు ఆందోళన చెందు తున్నారు. ఈ సమస్యలపై ప్రజలు పలుమార్లు టౌ న్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేశా రు. అయినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకో లేదని వారు ఆరోపిస్తున్నారు. అధి కారులు వచ్చి చూసి వెళ్తున్నారు కా నీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. నివా స ప్రాంత ంలో వాణి జ్య భవనం వల్ల భవి ష్యత్తులో చాలా సమ స్యలు వస్తాయి. అధి కారులు వెంటనే జో క్యం చేసుకుని ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు



**హయత్ నగర్, ఆగస్టు 19 (జనంసాక్షి):** హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సెబి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేయబడిన స్మార్ట్ ఇన్వెస్టర్ అవేర్నెస్ ప్రోగ్రాం కళాశాల ఎకనామిక్స్, కామర్స్ విభాగాలు సంయుక్తం గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు స్మార్ట్ ఇన్వెస్ట్మెంట్ , అత్యాశకు పోరాదని గేమింగ్, ఫ్రాడ్ ఇన్వెస్ట్మెంట్, మొబైల్ యాప్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలని వారు తెలియజేశారు. ముఖ్య వక్త ముచ్చ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫైనాన్షియల్ లిటరసీ, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక ప్రణాళిక, క్రమశిక్షణ గల ఆర్థిక జీవనానికి కావలసిన మెలకువలను వారు తెలిపారు. పొదుపు, పెట్టుబడి సాధనాలు, ఈక్విటీ పెట్టుబడులు, జాగ్రత్తల పై విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇందిర, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి రమాదేవి, వాణిజ్య విభా గాధిపతి, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్. బి నరసింహ, డాక్టర్ శారదా దేవి, షేక్ మహబూబ్, ఎన్.బాల, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పట్టాలు అందించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**ఓయూ ఆగస్టు 19 (జనంసాక్షి):** ప్రపంచంలోని ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 84 స్నాతకోత్సవం సందర్భంగా ఓయూ ఠాగూర్ అడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణుదేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ .నారాయణ్ వీసీ కుమార్ మొగుళం" పిహెచ్డి డాక్టరేట్ పలువురు అందించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్.

# మధురమైన జ్ఞాపకం ఫోటో



**షాబాద్, ఆగస్టు 19(జనంసాక్షి):** జీవితంలో నీ ఎన్నో మధురమైన సంఘ టన లను, జ్ఞాపకాలను భద్రపరిచేదే ఈ ఫోటో అని రంగారెడ్డి జిల్లా ఫోటో గ్రా ఫర్ల యూనియన్ సంఘం అధ్యక్షులు శివలింగం అన్నారు. మంగళవారం జాతీ య ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద లూయిస్ డాగ్యురే చిత్రపటానికి ఫోటోగ్రాఫర్లతో కలిసి పూలమాలవేసి జాతీ య ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మా ట్లాడుతూ... ఒక్క క్లిక్ తో ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే అ ద్భుతమైన శక్తి ఒక్క ఫోటోగ్రఫీ కే ఉంది అని అన్నారు. అలాగే ఫోటో గ్రాఫర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు లక్ష్మణ్, రాము, రవీందర్, శేఖర్, పాల్గొన్నారు.

## పత్తికుంట చెరువు వద్ద ఏర్పాట్ల పై ఎమ్మెల్యే సమీక్ష



**రాజేంద్రనగర్,ఆగస్టు19 (జనంసాక్షి):** ఆగస్టు 27న వినాయక చవితి పండుగ నవరాత్రులు, నిమజ్జనం ఏర్పాట్ల పై ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సమీక్షించారు. మంగళవారం ఆయన రాజేంద్రనగర్ లోని పత్తికుంట చెరువు వద్ద మున్సిపల్ ఉప కమిషనర్ సురేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎస పి శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు, విద్యుత్ అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక ప్రతిమలు పెరగడంతో ప్రకృతి సహజ సిద్ధమైన పత్తికుంట చెరువుకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా తాకిడి పెరిగిందని దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశించారు..నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీధర్, మల్లారెడ్డి, మహేష్, బాల్ రెడ్డి , మహేశ్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**బషీరాబాద్,ఆగష్టు 15 (జనంసాక్షి):** ఎక్మాయి గ్రామ మాజీ సర్పంచ్ శామ ప్ప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హైదరాబాద్ గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమీక్షంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సిములు గౌడ్, పిఎం ఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకరప్ప తెలిపారు.

## ఉపాధ్యాయులు విధులకి సంగంకాలన్ వాగు అడ్డంకి



**తాండూరు అగస్టు 19(జనంసాక్షి):** నిరంతరం కురుస్తున్న వర్షాలకి సం గంకాలన్ వాగు ఉధృతంగా ప్రవవేస్తుండడంతో పాఠశాలకు వెళ్ళవల్సిన ఉపాధ్యాయులు మధ్యలోనే వాగుద గ్గర ఆగాల్సి వచ్చింది. తాండూర్ నుండి వర్షంలో తడుస్తూ విధులకు హాజరై విద్యార్థులకు పాటలు చెప్దామని వొచ్చి వాగు ఉధృతంగా ప్రవహించడంతో చేసేదేం లేక అక్కడే వేచి నిలబడ్డారు. ఉన్నత విద్య కోసం పిల్లలని తాండూర్‌కి పంపడానికి కూడా తల్లి తండ్రు లు బయపడుతున్నారు .గంట పాటు వర్షం పడితే వాగు ప్రవహిస్తోంది వా గు దిగే వరకు రాకపోకలకు అవకాశం ఉండదు. దయచేసి పాలకులు అధి కారులు ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరారు.

# సాయికిరణ్‌పై మార్వాడీల దౌర్జన్యం



## దాడి చేసినవారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు

**కొడంగల్ ,ఆగస్టు 19(జనం సాక్షి)** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ మంగళ వారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం మొండ మార్కెట్లో నడిరోడ్డు పైన పెట్టిన కారును పక్కకు తీయమని మర్యాదపూర్వకంగా మాట్లాడుతుంటే ఆకారణంగా, దౌర్జన్యంగా సాయికిరణ్ అనే దళిత యువకుడ్ని కులం పేరుతో దూషిస్తూ,దాడి చేసిన మార్వాడీలపై వెంటనే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా మార్వాడి,గుజరాతి,రాజస్థాన్ కు చెందిన కొన్ని తెగలు బ్రతుకుతెరువుక కోసం ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడి భాష,సంస్కృతి,సాంప్రదాయాలను దెబ్బతీస్తూ ఇక్కడ అన్ని రంగాల్లో దొంగ దారులో నాసిరకమైన ఉత్పత్తులతో వ్యాపారం చేస్తూ తెలంగాణ కులవృత్తులైన స్వర్ణకారుల(గోల్డ్ స్మిత్), పద్మశాలి(చేనేత),స్వీట్స్, హార్డ్వేర్, కిరాణం అనేక చేతివృత్తులను దెబ్బతీస్తూ ఈ ప్రాంత భాష,సంస్కృతి పై దాడి చేస్తూన మార్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వాళ్లని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బహుజనుల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న



**ఘట్కేసర్ (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలోని (ఓ ఆర్ ఆర్) హైదరాబాద్ శివారు రహదారి కూడలి (సర్వాయి పాపన్న చౌరస్తా)వద్ద బహుజనుల చక్రవర్తి సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘట్కేసర్ గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. దళిత బహుజనుల చక్రవర్తి అని, గౌడ కులంలో పుట్టి అన్ని కులాలతో దండు గట్టి ముస్లిం మత స్త్రీ ని పెళ్ళాడి, 12 వేల సైన్యంతో, ఎన్నో కోటలను ఓడించి, చివరకు గోల్కొండ కోటను జయించి బహుజనుల చక్రవర్తి అయ్యారు. మొగల్ చక్రవర్తులను గడగడ లాడించిన చక్రవర్తి అని, మరాఠవాడ ఛత్రపతి శివాజీకి సమకాలికుడని, లండన్ మ్యూజియంలో పాపన్న చరిత్ర ఉందని, మన ప్రభుత్వాలే పాపన్న చరిత్రను అంతగా పట్టించుకోలేదని ఈ సందర్భంగా తెలిపారు. అతని ధైర్య సాహసాలు, పోరాటపటిమ, తన వీరత్వం ఎంతో గొప్పదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బందారి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ, ఎమ్మెల్యే గా పోటీ చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్, మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, మైనార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్ అన్ను బాయ్, క్రిస్టియన్ అధ్యక్షులు కృపానిధి గౌడ సంఘం నాయకులు, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్లు సారా శ్రీనివాస్ గౌడ్, డొంకిని బిక్షపతి గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, అన్ని పార్టీల నాయకులు పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నల్లవెల్లి శేఖర్ నాయకులు మహిళా మణులు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పాత్రికేయ ఫోటో గ్రాఫర్లకు ఘన సత్కారం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** వరల్డ్ ఫోటో గ్రఫీ డే సందర్భంగా వివిధ వార్త పత్రికలలో విశిష్ట సేవలు అందిస్తున్న ఫోటోగ్రాఫర్లకు ఘనంగా సత్కరించి, మెమొంటో, సర్టిఫికెట్లను అందించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. ఒక్క క్లిక్ తో మనస్సును తాకే శక్తీ, దేశాన్ని కదిలించే శక్తీ, శాసించే శక్తీ ఒక్క ఫోటోకు మాత్రమే ఉంటుంది. అలాంటి ఫోటోలను తీసే ఫోటో గ్రాఫర్లకు అభినందించడం బాధ్యతాయుతమైన చర్యగా భావించి సన్మాన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# 18 ఏండ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### తాహసిల్దార్ బి.విజయ్ కుమార్




**కొడంగల్ ,ఆగస్టు 12 (జనం సాక్షి):** కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ బి.విజయ్ కుమార్ అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. బిఎల్వోలలకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసుకొనేలా సహకరించాలని తాహసిల్దార్ కోరారు.కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఎలక్షన్ డ్యూటీ తహసిల్దార్ అనిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కేబుల్ టీవీ ఆపరేటర్ల ఆందోళన

**షాబాద్, ఆగస్టు 19(జనం సాక్షి):** మండల కేంద్రంలోని విద్యుత్ స్తంభాలకు గల కేబుల్ టీవీ, ఇంటర్నెట్ కేబుల్ లను విద్యుత్ అధికారులు తొలగించడంతో మండల కేంద్రంలోని కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ఆపరేటర్లు ఆందోళన చేపట్టారు. మంగళవారం కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో వాటి మరమ్మత్తులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని, భారీ నష్టం వాటిల్లిందని వాపోయారు. కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో ప్రజా కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడిందని, ఇకనైనా విద్యుత్ అధికారులు కేబుల్ వైర్లు తొలగించకుండా విద్యుత్ మరమ్మత్తులు జరపగలరని కోరారు ఈ కార్యక్రమంలో పల్లె శివకుమార్, రామ్మోహన్, బిఎస్ఎన్ఎల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జ్ఞాపకానికి సజీవ సాక్ష్యం ఫోటోగ్రఫీ : బలరాం యాదవ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి) :** ప్రతి మనిషికి తన వ్యక్తిగత జీవితంలో ఎన్నో మధురానుభూతులు ఉంటాయని, వాటిలో కొన్నింటికి సజీవ సాక్ష్యం గా నిలిచేదే ఫోటో, ఫోటోగ్రఫీ అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన గణేష్ యాదవ్ అనే ఫోటోగ్రాఫర్ ను బలరాం యాదవ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కొండాపూర్ చౌరస్తా పరిధిలోని బొటానికల్ గార్డెన్, పరిసర ప్రాంతాలకు సంబంధించిన ప్రజలకు ఫోటోగ్రఫీ అవసరాలను తీరుస్తూ వారికి ఎంతో సుపరిచితుడుగా మారిపోయాడన్నారు. చాలామంది ఇళ్లలో ఏ శుభకార్యం జరిగినా గణేష్ యాదవ్ ను కార్యక్రమానికి పిలిచి ఫోటోలు తీయించుకోవడం ఆనవాయితీ అని, శ్రీరామ్ నగర్ ప్రాంతంలో కనీస రోడ్డు సౌకర్యాలు సైతం లేని సందర్భంలో గణేష్ యాదవ్ ఓ కుటుంబ సభ్యునిగా మెలుగుతూ ప్రతి ఒక్కరికి ఫోటోలను తీసి పెట్టి ఎన్నో జ్ఞాపకాలను అందించడం ఎంతో అభినందనీయమన్నారు. అలనాటి జ్ఞాపకాలకు ఫోటోగ్రఫీ రూపంలో ప్రాణం పోసిన గణేష్ యాదవ్ శ్రీరామ్ నగర్ ప్రాంతంలో ఎప్పటికీ ఓ మంచి శ్రేయోభిలాషిగా మిగిలిపోతాడు అనడంలో సందేహం లేదన్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్ నవీన్ అనే ఫోటోగ్రాఫర్లను సైతం బలరాం యాదవ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, వెంకటేశ్వర్లు, అవదీష్, నారాయణ, జయపాల్ రెడ్డి, అశోక్, సన్నీ యాదవ్, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకురాలు నర్మద కిష్టప్ప



**కొడంగల్ ,ఆగస్టు 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమింపబడిన డాక్టర్ ఆర్.ఏస్. ప్రవీణ్ కుమార్ ను హైదరాబాద్ లోని తన నివాసంలో కొడంగల్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు శ్రీమతి కుర్వ నర్మద కిష్టప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయకులను మంటపాలకు తరలించే
# సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**గణేష్ మంటపాలలో ఉదయం సాయంత్రం భగవద్గీత ను ప్రసారం చేయండి**

**హిందూ ఉత్సవ కేంద్ర సమితి సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి దేవగారి రమేష్ కుమార్**

**తాండూరు అగస్టు 19(జనంసాక్షి) :** రాబోయే వినాయక చవితి ని దృష్టిలో పెట్టుకుని వర్షాలు చాలా కురిసే అవకాశం ఉందని గణేష్ మంటప నిర్వాహకులు తగుజాగ్రతలు వహించాలని హిందూ ఉత్సవ కేంద్ర సమితి సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి దేవగారి రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఓ్రపకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకులను మంటపాలకు తరలించే సమయంలో జాగ్రత్తలు పాటించాల న్నారు. గణేశు నికి ఆగమనం నిర్వహించే టప్పుడు లైటింగ్ సిస్టం సౌండ్ సిస్టం ఉంటుంది కాబట్టి ఎక్కడైనా ఈ వర్షం కారణంగా షాక్ వచ్చే అవకాశాలు ఉంటాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా మంటపాలు ప్లాస్టిక్ కవర్ గాని లేక టీన్ షెడ్లు గాని వేయించుకోవాన్నారు. అక్కడ లైటింగ్ సిస్టం సౌండ్ సిస్టం వైర్లు ఎక్కడ తగలకుండా చూసుకోవాలి. నిమజ్జనం సమయంలో కూడా చాలా జాగ్రత్తలు పాటించికుంటు గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో భక్తి పాటలతో జరుపుకుందామన్నారు. గణేష్ మంటపాలలో ఉదయం సాయంత్రం భగవద్గీత ను ప్రసారం చేయాలని విజ్ఞప్తి చేశారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి సూచనలు పాటించి సహకరించాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

- **ఫోటోగ్రాఫర్లను జర్నలిస్టులను సన్మానించిన లయన్స్ క్లబ్**
- **రక్తదానం అన్నదానం నిర్వహించిన ఫోటోగ్రాఫర్**




**తాండూరు అగస్టు 19(జనంసాక్షి) :** ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం పురస్కరించుకొని తాండూర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం తాండూర్ పట్టణంలో ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి ఫోటో గ్రాఫర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎమర్జెన్సీ ఉన్న బాధితునికి రక్తదానాన్ని అందజేశారు. ఈ మేరకు తాండూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శరణబసప్ప పలువురి ఫోటోగ్రాఫర్లకు, ఫోటోగ్రాఫర్ నుంచి జర్నలిస్టు వరకు వచ్చిన దూరదర్శన్, రాజ్ న్యూస్ రిపోటర్ నరేంద్, ఆశయం వెబ్ రిపోటర్ శ్రీనివాస్ ను సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రతినిధులు క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నేటి జ్ఞాపకాలను రేపటికి పదిలంగా అందజేసేది ఫోటో అని అలాంటి ఫోటోలను తీస్తున్న ఫోటోగ్రాఫర్ల సేవలు మరువలేని అని అన్నారు. అలాగే ఇదే వృత్తిలో ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు కూడా మరువలేనివని అన్నారు. ఫోటోగ్రాఫర్లు జర్నలిస్టుల బంధం విడదీయ లేనిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి దివ్య రాము, సీనియర్ ఫోటోగ్రాఫర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు మరియు వీరన్న, వెంకటేష్, లీట్టు భాస్కర్,రాజు,అంజి, ఓంకార్ శివ, అనిల్, నితిన్, శరత్,నర్సిమా ,రాజు,రాజశేఖర్, శరత్,పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.




## బి.టెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఒరియంటేషన్


హైదరాబాద్, ఆగస్టు 19 :షేక్ పేట్ లోని జి.నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో బి.టెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు, కవి, నాటక రచయిత శ్రీ తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో చేసిన స్ఫూర్తిదాయక సంభాషణతో అందరినీ ఆకట్టుకున్నారు. జి.ఎన్.ఐ.టి.ఎస్ అధ్యక్షులు జి. రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షురాలు జి. విద్య రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె.రమేశ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ ఉదయం లేచే అలవాటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ అలవాటు క్రమశిక్షణతోనే సాధ్యమని, ముఖ్యంగా రాత్రివేళల్లో ఎలక్ట్రానిక్ పరికరాలను పరిమితంగా వాడడం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు, దృక్పథం ఎలా పెంపొందించుకోవాలో విలువైన సూచనలు ఇచ్చారు.

## శేరిలింగంపల్లిలో కో లివింగ్ హాస్టల్‌పై కఠిన చర్యలు చేపట్టాలి... మదర్ సేవాసమితి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (జనం సాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అక్రమంగా నడుస్తున్న కో-లివింగ్, పీజీ హాస్టల్స్‌ను తక్షణమే మూసివేసి, వాటిపై కఠిన చర్యలు చేపట్టాలని మదర్ సేవాసమితి అధ్యక్షుడు బద్దం కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేస్తూ, మంగళవారం ఆయన బహిరంగ సమావేశంలో ఈ అంశంపై లేఖ విడుదల చేశారు. మాదాపూర్, మియాపూర్, కొండాపూర్, శ్రీరామ్ నగర్, హాఫీజ్‌పేట్, గచ్చిబౌలి, నానక్ రామ్ గూడ, రాఘవేంద్ర కాలనీ, అంజయ్య నగర్, గౌలిదొడ్డి ప్రాంతాల్లో కో-లివింగ్ హాస్టల్స్ పేరుతో యువతీ యువకులు ఒకే గదిలో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఇది నేర ప్రవృత్తి, హత్యలు, అత్యాచారాలకు దారితీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హాస్టల్స్ భారతీయ సంస్కృతిని కాదని, పాశ్చాత్య విష సంస్కృతిని ప్రోత్సహిస్తూ యువతలో విపరీత ధోరణులను పెంచుతున్నాయని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో 100-200 గజాల స్థలంలో 5-6 అంతస్తుల భవనాలు నిర్మించి, వీటిని అద్దెకిచ్చి సొమ్ము చేసుకుంటున్నారని, ఇవి సాంప్రదాయ కుటుంబాలకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయని తెలిపారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఈ అసాంఘిక చర్యలకు అడ్డుకట్ట వేసి, శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మదర్ సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లేడు చౌదరిగూడ తహసీల్దార్ కార్యాలయం శిథిలం

**వర్షంతో రికార్డులకు ముప్పు, సిబ్బంది భయం**



**కొందర్గు, ఆగస్టు 20 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండల తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థలో ఉండి, భారీ వర్షాలతో పైకప్పు పెచ్చులు ఊడి, రికార్డు గదుల్లోకి నీరు చేరుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా ఏర్పాటైన ఈ మండల కార్యాలయానికి చౌదరిగూడ గ్రామ పంచాయతీ భవనాన్ని కేటాయించారు. అయితే, ఈ భవనం శిథిలమై, స్లాబ్ పెచ్చులు ఊడుతుండటంతో సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. అకాల వర్షాలతో నీరు కార్యాలయంలోకి చొచ్చుకొని వస్తుండటం వల్ల రెవెన్యూ రికార్డులు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకవేళ భారీగా నీరు చేరితే, రికార్డులు గోదావరి నదిలో కొట్టుకుపోయినట్లేనని సిబ్బంది భయపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి, నూతన మండల కార్యాలయ భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు



**ఆమనగల్/తాండూరు, (జనం సాక్షి):** రంగారెడ్డి జిల్లాలో అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) అధికారులు ఆగస్టు 19న ఆమనగల్ మరియు తాండూరు ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో ముగ్గురు అవినీతి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆమనగల్ మండల తహసీల్దార్ చింతకింది లలిత, మండల సర్వేయర్ కోట రవి లంచం స్వీకరిస్తూ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఫిర్యాదుదారు తన అమ్మమ్మ పేరిట ఉన్న భూమిని తన పేరు మీద రిజిస్టర్ చేయడానికి, రికార్డుల్లో సవరణలు చేయడానికి ఈ ఇద్దరు అధికారులు చెరో రూ.50,000 డిమాండ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీ రేంజ్-2 యూనిట్ అధికారులు నిర్వహించిన దాడిలో సర్వేయర్ కోట రవి రూ.50,000 తీసుకుంటూ పట్టుబడగా, తహసీల్దార్ లలిత ఇప్పటికే రూ.50,000 లంచం స్వీకరించినట్లు గుర్తించారు. ఇద్దరు అధికారులను అరెస్టు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

ఇదే సమయంలో, తాండూరు మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బెజ్జు రమేష్ రూ.15,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. హైదరాబాద్ రోడ్డులో షెడ్ నంబర్ కేటాయింపు కోసం బాధితుడు సంప్రదించగా, రమేష్ రూ.20,000 డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో రూ.15,000 నగదుతో రమేష్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్టు చేశారు. ఈ ఘటనలో ఇతరుల ప్రమేయం ఉందా అని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఏసీబీ అధికారులు లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ అధికారులపై ఫిర్యాదు చేయాలని, 1064 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా లేదా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అవినీతికి వ్యతిరేకంగా ఏసీబీ నిరంతర పోరాటంలో భాగంగా ఈ దాడులు జరిగాయని తెలంగాణ ఏసీబీ ప్రజాసంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐదుగురు అధ్యాపకులకు ఓయూ నుండి పిహెచ్‌డి ప్రధానం

**హయత్ నగర్, ఆగస్టు 19 (జనం సాక్షి) :** ఉస్మానియా విశ్వవిద్యాలయం 84 వ స్నాతకోత్సవం మంగళవారం విశ్వవిద్యాలయం లోని ఠాగూర్ ఆడిటోరియం లో నిర్వహించారు. ఛాన్సలర్ హోదా లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్య అతిథిగా ఇస్రో చైర్మన్ డాక్టర్.వి.నారాయణన్ లు డాక్టరేట్ లను అందజేశారు. హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పనిచేస్తున్న ఐదుగురు అధ్యాపకులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ఇస్రో చైర్మన్ డాక్టర్. వి.నారాయనన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు ను అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. పిహెచ్ డి అవార్డులు అందుకున్న వారిలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ అవేస్ మొహియుద్దీన్, డాక్టర్ డి .మధు, భౌతిక శాస్త్రం, డాక్టర్ మల్ల, ఇంగ్లీష్, డాక్టర్ ఇ .యాదగిరి రెడ్డి, డాక్టర్ వి నాగరాజ్ రాజనీతి శాస్త్రం అధ్యాపకులు ఉన్నారు. కళాశాల నుంచి ఐదుగురు అధ్యాపకులకు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) చైర్మన్ డాక్టర్ నారాయనన్ చేతుల మీదుగా పిహెచ్ డి డాక్టరేట్ అందుకోవడం సంతోషదాయక విషయమని వారు పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు పరిశోధనలో రాణించటం, ఆ ఫలితాలు విద్యార్థుల విజ్ఞానానికి, పరిశోధనలకు జిజ్ఞాస ప్రాజెక్టులలో ఎంతగానో ఉపయోగమని వారు తెలిపారు. డాక్టరేట్ అవార్డు గ్రహీతలకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

## పేస్ కమిటీ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ నర్సయ్య

**ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పేస్ మీటింగ్ నిర్వహన.**

**జిల్లేడ్ చౌదరిగుడా ఆగస్టు 20 (జనం సాక్షి) :** చౌదరిగుడా ఎసై ఆధ్వర్యంలో పేస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా గణేష్ ఉత్సవాల నిర్వ కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు. సిఐ నర్సయ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీ మండపాల దగ్గర జాగ్రత్తలు పాటించాలి ప్రతి మండపం నుంచి పోలీస్ శాఖ సూచించిన యాప్ లో నమోదు చేసుకోవాలి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే మొహమాట లేకుండా చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు అదే విధంగా ఎస్సై విజయ్ మాట్లాడుతూ ఈ మండల కేంద్రంలో గత సంవత్సరంలో శాంతియుతంగా జరిగినట్లు గణేష్ నిమజ్జనాలు జరగాలని సూచించారు చెరువులు వాగులు నిండడంతో నిమజ్జనం రోజు చిన్నారులను తీసుకపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి డీజే లు పెట్టి అతి ఉత్సాహాలు ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు అదేవిధంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు సమయపాలన పాటించి జరుపుకోవాలని తెలిపారు.ద

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మొయినాబాద్ ఆగస్టు 19 జనంసాక్షి :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కరించుకొని ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... స్వయంగా కెమెరా తీసుకుని ఫోటో దింపుతున్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సీనియర్ పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

